TGTEL/25/A4812

వాయిస్ ఆఫ్ వందే భారత్

Voice of Vande Bharath

తెలుగు దినపత్రిక

సంపుటి : 01| సంచిక : 88 | పేజీలు : 04| వెల: రూ.3/-

తెలంగాణ

శుక్రవారం | అక్టోబర్ 23, 2026



2లో..

ఎల్‌నినో ముప్పుపై ప్రజలను అప్రమత్తం చేయాలి

రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని, తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ ప్రజలను, రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో అనేది ప్రకృతి సృష్టించిన విపత్కర పరిస్థితి అని, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు, మన దేశంలోని పలు రాష్ట్రాలు ఈ కరువు ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు వచ్చిందంటూ కేటీఆర్, హరీశ్ రావు రాజకీయ దురుద్దేశంతో చిల్లర ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

- సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో వచ్చే 8 నుండి 10 నెలల పాటు తీవ్ర కరువు పరిస్థితులు
- ప్రజాభవన్ సమావేశంలో ప్రతిపక్షాల వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజం

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :

హైదరాబాద్ నగరానికి ముంపు పొంచి ఉంది

- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలింపుపై పోరాటం
- ఎంపీ ఈటల రాజేందర్
- అక్టోబర్ 27 నుండి క్షేత్రస్థాయి పాదయాత్ర..
- 25న రౌండ్ టేబుల్ సమావేశం
- రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి ఈ ప్రాంతాన్ని విస్మరించారని విమర్శ



3లో..

కాంగ్రెస్ వైఫల్యాలపై పట్టభద్రుల తీర్పుతోనే సమాధానం



4లో..

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, బీఆర్ఎస్ నేతలు
- దసరాకు ఇస్తామన్న డీఏలు ఏమయ్యాయి?
- నవంబర్ 6లోగా ప్రతీ పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి



4లో..

ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లను అడ్డుకుంటాం

- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత
- రాజధాని రణభేరి సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పోటీ చేస్తామని ప్రకటన

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF
VANDE BHARATH
శుక్రవారం, అక్టోబర్ 23, 2026

పైప్డ్ నేచురల్ గ్యాస్ అనుమతులు త్వరగా మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్
- కలెక్టరేట్‌లో మేఘా గ్యాస్ ప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందేభారత్ : హనుమకొండ పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇళ్లకు నేరుగా పైప్డ్ నేచురల్ గ్యాస్ అందించేందుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మేఘా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఐహోసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం, సరఫరా విధానం మరియు వివిధ శాఖల నుంచి రావాల్సిన అనుమతులపై సుదీర్ఘంగా చర్చించారు. వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న పర్మిషన్లను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు వీలైనంత త్వరగా పీఎన్జీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కంపెనీ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఎన్‌హెచ్ఏఐ అధికారి లింగయ్య, ఆర్ అండ్ బి ఈఈ దేవిక చౌహాన్, డీపీవో లక్ష్మీ రమాకాంత్, విద్యుత్ శాఖ ఏడీఈ గంగారెడ్డి, మేఘా సంస్థ ప్రతినిధులు హరి, ఎస్.కే.రషీద్, ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పుపై ప్రజలను అప్రమత్తం చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో వచ్చే 8 నుండి 10 నెలల పాటు తీవ్ర కరువు పరిస్థితులు
- ప్రజాభవన్ సమావేశంలో ప్రతిపక్షాల వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజం



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని, తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ ప్రజలను, రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో అనేది ప్రకృతి సృష్టించిన విపత్కర పరిస్థితి అని, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు, మన దేశంలోని పలు రాష్ట్రాలు ఈ కరువు ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు వచ్చిందంటూ కేటీఆర్, హరీశ్ రావు రాజకీయ దురుద్దేశంతో చిల్లర ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.



• తాగునీటికే మొదటి ప్రాధాన్యత:

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు 20 శాతానికి పడిపోయాయని, డెడ్ స్టోరేజీకి చేరుకున్నాయని తెలిపారు. వచ్చే సీజన్‌లో సాగునీటికి నీటి లభ్యత ఉండదని, కేవలం తాగునీటికే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అందువల్ల రైతులు ఆరుతడి పంటలు, కూరగాయల సాగు వైపే మొగ్గు చూపేలా రైతు వేదికల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పశుగ్రాసం, తాగునీరు అందించేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారులు 24 గంటలు కష్టపడి కోతలు లేకుండా సరఫరా చేశారని అభినందించారు.

• ఎల్‌నినోపై ప్రత్యేక కమిటీ:

కరువు పరిస్థితుల పర్యవేక్షణకు భట్టి విక్రమార్క నేతృత్వంలో సబ్‌కమిటీని, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టి వాస్తవాలు వెల్లడించేందుకు సీనియర్ అధికారి రామకృష్ణారావును ప్రత్యేక అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, తమ ప్రభుత్వం ఏడు రకాల సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో నేడు ఇతర రాష్ట్రాల వ్యాపారులు కూడా క్వింటాల్‌కు రూ.3,400 నుండి రూ.4,000 వరకు అడ్వాన్స్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నారని గుర్తుచేశారు.

• నవంబర్ 1న ఢిల్లీలో భారీ సభ:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా పేదల హక్కులను కాలరాసి, అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలని చూస్తోందని సీఎం విమర్శించారు. దీనికి నిరసనగా రాహుల్ గాంధీ నేతృత్వంలో నవంబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, తెలంగాణ నుండి 10 వేల నుండి 15 వేల మంది కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- మామునూరు 4వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ
- జెండా ఊపి ప్రారంభించిన బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎస్.శ్రీనివాస్ రావు
- పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి



మామునూరు, వాయిస్ ఆఫ్ వందే భారత్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మామునూరులోని 4వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాస్ రావు జెండా ఊపి ఈ భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మామునూరు బెటాలియన్ ఏజీ-1 గేట్ నుండి ప్రారంభమై, మిల్స్ కాలనీ మీదుగా బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ వరకు సాగి, తిరిగి బెటాలియన్ ప్రాంగణానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో బైక్‌లపై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్.వి.ఎస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. దేశ శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను స్మరించుకుంటూ, ప్రజల్లో పోలీసుల త్యాగాలపై అవగాహన కల్పించేందుకే ఈ బైక్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజు, ఆర్ఐలు కార్తీక్, రాజ్‌కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు



- పారిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ, అన్నదానం
- హాజరైన గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్

వరంగల్, వాయిస్ ఆఫ్ వందేభారత్ : ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రముఖ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ చౌరస్తాలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సుమారు వెయ్యి మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్‌లు మాట్లాడుతూ.. కొండా మురళీధర్ రావు వంచనగిరి సర్పంచ్‌గా రాజకీయ ప్రవేశం చేసి, గీసుకొండ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా, వంచనగిరి సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికై సుదీర్ఘకాలం ప్రజలకు సేవ చేసిన గొప్ప నేత అని కొనియాడారు. పేదల విద్య కోసం వంచనగిరిలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు, పరకాల, శాయంపేటలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటుకు, అలాగే అగ్రంపాడు జాతర నిమిత్తం తన సొంత భూమిని విరాళంగా ఇచ్చిన ఉదార స్వభావి కొండా మురళి అని ప్రశంసించారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు. తూర్పు నియోజకవర్గంలో గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో ఇలాంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కురిమిళ్ళ సంపత్, మబ్బు ప్రవీణ్, సయ్యద్ వాసిం, మాజీ కార్పొరేటర్లు కత్తెరసాల వేణుగోపాల్, జారతి రమేష్, బసవరాజ్ కుమార్, బాలేనా సురేష్, ఓని భాస్కర్, వాస్కుల బాబు, బైరబోయిన ఉమా, దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఎలగం లీలావతి సత్యనారాయణ, కేడల పద్మ, మేడిది రజిత మధుసూదన్, నాగపూరి కల్పనా సంజయ్ బాబు, చింతాకుల అనిల్, వల్లం పద్మ రవి, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కొండా దంపతుల అభిమానులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF
VANDE BHARATH
శుక్రవారం, అక్టోబర్ 23, 2026



పట్టభద్రుల సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యం!

- **ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులకు మామిండ్ల రాజు దిశానిర్దేశం**

న్యూ శాయంపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ : నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాలు, పీసీసీ సభ్యుడు బట్టి శీనన్న సూచనల మేరకు 31వ డివిజన్ న్యూ శాయంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిండ్ల రాజు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటరు జాబితాను పరిశీలించుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

31వ డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

గతంలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యూ శాయంపేటలో వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ వాతావరణం నుంచి ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి గల్లీలో నాణ్యమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిరుద్యోగులకు భరోసా

గ్రూప్–1, 2, 3, 4తో పాటు పోలీస్, ఆరోగ్య, ఇంజినీరింగ్ శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాల వివరాలను పట్టభద్రులకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక అభివృద్ధే ధ్యేయంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ మార్క విజయ్, డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్, మాజీ అధ్యక్షుడు అంకేశ్వర్ సురేందర్, నాయకులు నాగనబోయిన బాబురావు, శీలం శీను, డిసిసి మెంబర్ మామిండ్ల సురేష్, పిండి రమేష్, కనుకుంట్ల కృష్ణ, ఏనబోతుల సతీష్, మంద సునీల్, బొల్లం పున్నం చందర్ తదితర సీనియర్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

ఓటరు నమోదు, ప్రచార వ్యూహాలపై న్యాయవాదులు, పీపీలతో సమీక్ష



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాబోయే నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ ఎన్నికల నేపథ్యంలో జీపీలు, ఏజీపీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రముఖ న్యాయవాదులతో కలిసి లీగల్ సెల్ నాయకులు సమావేశమై భవిష్యత్ ప్రణాళికపై చర్చించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడితో ఓటరు నమోదు చేయించడం, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీ ప్రచార వ్యూహాలను రూపొందించి, పార్టీ అభ్యర్థి విజయానికి సమన్వయంతో కృషి చేయాలని నిర్ణయించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ న్యాయవాదులు క్రియాశీలక పాత్ర పోషించాలని, సమష్టి కృషితో విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. “న్యాయవాదుల ఐక్యత– పట్టభద్రుల భాగస్వామ్యం–కాంగ్రెస్ విజయానికి బాట” అనే నినాదంతో ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని స్పష్టం చేశారు.

బతుకమ్మ పూలతో సేంద్రియ ఎరువు తయారీ అభినందనీయం

- **‘వ్యర్థం నుంచి సంపద’ సాధ దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు**
- **పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రశంసలు**



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : బతుకమ్మ పండుగ అనంతరం నీటిలో నిమజ్జనం చేసిన పూలను ప్రత్యేకంగా సేకరించి, వాటిని సేంద్రియ ఎరువుగా మార్చే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టిన జిల్లా యంత్రాంగాన్ని సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు నిమ్మల శ్రీనివాస్ ప్రశంసించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్‌పాయ్ ఆలోచనతో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న ఆధ్వర్యంలో నగరంలోని నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఈ కంపోస్టింగ్ ప్రక్రియను ప్రారంభించడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో తంగేడు, గునుగు వంటి పూలను పెద్ద ఎత్తున ఉపయోగిస్తారని, అనంతరం అవి చెత్తగా మారి కాలువల్లో వేయడం వల్ల కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. అలా కాకుండా, శాస్త్రీయ పద్ధతిలో పూల వ్యర్థాలను సేకరించి కంపోస్ట్ చేయడం ద్వారా ‘వ్యర్థం నుంచి సంపద’ అనే ఆలోచన ఆచరణలోకి వస్తుందన్నారు. ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలు నగర పరిశుభ్రతను పెంచడంతో పాటు వ్యర్థాల నిర్వహణకు దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ కంపోస్టింగ్ విధానాన్ని మరింత విస్తృతం చేయాలని, తయారైన సేంద్రియ ఎరువును నగరంలోని పార్కులు, డివైడర్లు మరియు మొక్కల పెంపకానికి వినియోగిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

హైదరాబాద్ నగరానికి ముంపు పొంచి ఉంది

- **జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరలింపుపై పోరాటం**
- **ఎంపీ ఈటల రాజేందర్**
- **అక్టోబర్ 27 నుండి క్షేత్రస్థాయి పాదయాత్ర..**
- **25న రౌండ్ టేబుల్ సమావేశం**
- **రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి ఈ ప్రాంతాన్ని పిస్మరించారని విమర్శ**

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని, ఈ కాలుష్యం నుండి నగర ప్రజలకు విముక్తి కలిగించేందుకు అక్టోబర్ 27 నుండి పాదయాత్ర చేపట్టనున్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన పాదయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 25న రౌండ్ టేబుల్ సమావేశం, 27 నుండి క్షేత్రస్థాయి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక అని రేవంత్ రెడ్డికి గతంలో ప్రజలు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే, ఆ పదవిని మెట్టుగా వాడుకున్నారే తప్ప ఈ ప్రాంత సమస్యల వైపు తొంగి చూడలేదని మండిపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మీథేన్ కాలుష్యం విడుదల చేస్తున్న కేంద్రాల్లో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ 4వ స్థానంలో ఉందన్న నివేదికలను ఆయన ప్రస్తావించారు. డంపింగ్ యార్డ్ వల్ల 30 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులతో అల్లాడుతున్నారని, గర్భస్రావాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యార్డ్ నుండి వెలువడే లీచేట్ నీటి వల్ల చెరువుల్లో చేపలు చనిపోతున్నాయని, మీథేన్ వాయువు వల్ల హైదరాబాద్ నగర ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని తెలిపారు. చెత్త ప్రాసెసింగ్‌కు ఆధునిక సాంకేతికతను వాడాలని సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి కోరినా ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకపోతే స్పష్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు, సాంకేతికత తెచ్చి సమస్యను పరిష్కరిస్తామని సవాల్ విసిరారు. డంపింగ్ యార్డ్ సమస్య కొలిక్కి వచ్చే వరకు జవహర్ నగర్‌లో సకల జనుల సమ్మె తరహా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా, పలువురు నేతలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన పాదయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జవహర్ నగర్ ప్రాంతంలో ప్రజలు పడుతున్న నరకయాతన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈటల రాజేందర్‌తో కలిసి తాము కూడా పాదయాత్రలో పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎస్. మల్లారెడ్డి, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ నాయకుడు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ గండే, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, సామా రంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.కె. శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, తిరుపతి యాదవ్, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శామీర్‌పేట్ మాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్, జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ బాబు, మాజీ ఎంపీటీసీ రషీదా బేగం, కాంటోన్మెంట్ అసెంబ్లీ కన్వీనర్ విజయ్ ఆనంద్ సహా భారీ సంఖ్యలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF
VANDE BHARATH
శుక్రవారం, అక్టోబర్ 23, 2026

ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లను అడ్డుకుంటాం



- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత
- రాజధాని రణభేరి సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పోటీ చేస్తామని ప్రకటన

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న పెట్టుబడులన్నీ ఫేక్ అని, ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని, లేనిపక్షంలో డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను అడ్డుకుంటామని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో నిర్వహించిన 'టీఆర్ఎస్ రాజధాని రణభేరి' బహిరంగ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ రాజధాని నగరంలో కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మురికినీరు, డ్రైనేజీ సమస్యలతో నగర ప్రజలు అల్లాడిపోతున్నారని మండిపడ్డారు. గ్రేటర్‌లో చెత్త సేకరణ కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని, కార్మికులకు అన్యాయం జరిగితే ముఖ్యమంత్రి ఇళ్ల ముందే చెత్త పోస్తామని హెచ్చరించారు. ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, గత సమ్మిట్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలి. ఏఐ రాకతో ఐటీ ఉద్యోగులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, వారి కోసం ప్రభుత్వం ఎలాంటి పాలసీ తీసుకురాకపోవడం దారుణమన్నారు. రోడ్లు గుంతలమయంగా మారాయని, దోమలు, కుక్కల బెడదతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ సహా మూడు కార్పొరేషన్ల ఎన్నికల్లో టీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని, అన్ని డివిజన్లలో పోటీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి శ్రీకాంత్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పార్టీ శ్రేణులను కోరారు. ఈ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



హైదరాబాద్ జిల్లాలో 'కుష్ఠు వ్యాధి కేసుల గుర్తింపు' సర్వే

ప్రారంభించిన డీఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవంబర్ 5 వరకు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కుష్ఠు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ శుక్రవారం గాంధీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 23 నుండి నవంబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగనుంది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. సమాజంలో ఇంకా గుర్తించబడని కుష్ఠు వ్యాధి కేసులను ముందస్తుగా గుర్తించి సకాలంలో ఉచిత చికిత్స అందించడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తిస్తారని, ముందస్తు నిర్ధారణ వల్ల శాశ్వత వైకల్యాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటిలోనూ కుష్ఠు వ్యాధికి మల్టీ డ్రగ్ థెరపీ చికిత్స ఉచితంగా అందుబాటులో ఉందని, ఈ మందులను క్రమం తప్పకుండా వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని కలెక్టర్/డీఎంహెచ్‌వో తెలిపారు. కుష్ఠు వ్యాధి పట్ల ఎలాంటి అపోహలు, వివక్ష వద్దని, శరీరంపై మచ్చలు లేదా స్పర్శ లేని ప్రాంతాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బోయగూడ యూపీహెచ్ సీని సందర్శించిన డీఎంహెచ్‌వో, అక్కడి సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఝాన్సీ రాణి, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, సీతాఫల్‌మండి క్లస్టర్ ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే నవీన్ యాదవ్
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష
- పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల విస్తరణకు పిలుపు



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. నాయకులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై పట్టభద్రుల తీర్పుతోనే సమాధానం

- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, బీఆర్ఎస్ నేతలు
- దసరాకు ఇస్తామన్న డీఏలు ఏమయ్యాయి?
- నవంబర్ 6లోగా ప్రతీ పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి

మధిర, వాయిస్ ఆఫ్ వందే భారత్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో కలిసి పార్టీ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యూత్ డిక్లరేషన్, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు నిరుద్యోగ యువతను తీవ్ర నిరాశకు గురిచేసిందని విమర్శించారు. దసరా పండుగ నాటికి విడుదల చేస్తామన్న ఉద్యోగుల డీఏలు ఏమయ్యాయని, పీఆర్సీ అమలుపై ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిలదీశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఫారమ్-18 ద్వారా నవంబర్ 6లోపు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ, తాము ప్రజలకు దూరం కాలేదని.. ఉద్యోగులు, నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై బీఆర్ఎస్ తరఫున నిరంతరం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నీటి నిల్వలను పరిరక్షించాలి

డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్

వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : భవిష్యత్తులో ఏర్పడే తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రజలు, ప్రభుత్వం భాగస్వామ్యంతో నీటి నిల్వలను పరిరక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, సామాజికవేత్త డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన ప్రభుత్వానికి పలు కీలక సూచనలతో విజ్ఞప్తి చేశారు. త్వరలోనే భూగర్భ జలాలు క్లిష్టమైన పరిస్థితికి చేరుకుంటాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో, గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బంది ప్రజలతో మమేకమై వాడిన నీటిని వృథాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భంలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వర్షపు నీటిని ఆదా చేయడం ద్వారా నీటి ఎద్దడిని చాలా వరకు అధిగమించవచ్చని తెలిపారు. ఉదాహరణకు 1,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న భవనం పైకప్పుపై పడే వర్షం ద్వారా సుమారు 2,000 లీటర్ల నీటిని సేకరించవచ్చని, ఆ నీటిని పైపుల ద్వారా నేరుగా ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తే భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.